ప్రజాశక్తి
శనివారం 24 జూన్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా





ఖరీఫ్‌కు సమాయత్తం



- ఆధునిక యంత్రాల వినియోగం
- నీరు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో నారుమళ్ళు
- నత్తనడకన సిసిఆర్‌సిల మంజూరు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రుతుపవనాలు రావడం, చెదరుమదురుగా వర్షాలు కురవడంతో ఖరీఫ్ సాగుకు రైతులు సమాయాత్తమవుతున్నారు. ఖర్చులు తగ్గుతాయనే కారణాన్ని చూపుతూ కొందరు రైతులు వరిలో వెద సాగుకు ఆసక్తి చూపుతున్నారు. ఆధునిక యంత్రాలను ఉపయోగిస్తున్నారు. నీరు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరి నారుమళ్ళు పోస్తున్నారు. కౌలు రైతులకు సీసీఆర్‌సి మంజూరు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాజిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో 4. 27 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుంది. కేవలం 500 ఎకరాల ఆయకట్టు ఉన్న ఘంటసాల మండలం దేవరకోట గ్రామంలో ఈ ఏడాది ఇప్పటికే 150 ఎకరాల్లో వెద పద్ధతిలో రైతులు వరిసాగు చేపట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విత్తనాలు వెద జల్లడానికి సీడ్ డ్రిల్‌ను, కలుపు మొలకత్తకుండా మందును స్ప్రే చేసేందుకు ఆధునిక యంత్రాలను ఉపయోగించారు. గతేడాది ఎక్కువగా మ్యాన్‌వల్ పద్ధతిలోనే విత్తనాలు వెదజల్లారు. ఈ ఏడాది యంత్రాలు వినియోగం పెరిగింది. ఈ ఒక్క ప్రాంతంలోనే కాదు... ఇప్పటికే జిల్లాలోని బందరు, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను, గుడ్లవల్లేరు తదితర ప్రాంతాల్లో 1500 ఎకరాలకు పైగా వెద పద్ధతిలో సాగు ప్రారంభించారు. గతేడాది 1,19,902 ఎకరాల్లో వెద పద్ధతిలో వరి సాగు చేయగా, ఈ ఏడాది ఈ విధానంలో మరింత విస్తీర్ణం పెరుగుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. అంతటా విత్తనాలు వెద జల్లేందుకు యంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఎకరాకు 12 నుంచి 18 కిలోలు వెద జల్లుతున్నారు. నారు మళ్ళ పెంపకం, నాట్లు వేయడం, గట్లు బాగుజేత తదితరాలకు ఎకరాకు రూ. 2000 నుంచి రూ.3000 వరకు ఖర్చులు తగ్గుతాయనే కారణంతో ఈ సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు.

895 ఎకరాల్లో నారుమళ్లు

ఈ నెల మొదటి వారంలోనే కాలువలకు నీరు వదిలామని ప్రభుత్వం ప్రకటించినా... పలు ప్రాంతాల్లో అందుబాటులోకి రాలేదు. అవసరమైన స్థాయిలో వర్షాలు కురవకపోవడం నారుమళ్లు జోరందుకోలేదు. నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో స్వల్ప విస్తీర్ణంలో 895 ఎకరాల్లో మాత్రమే నారుమళ్ళు పోశారు. ఒక ఎకరంలో నారు 25 ఎకరాలకు సరిపోతుంది. ఈ లెక్కన ఇప్పటి వరకు రైతులు పోసిన నారు మళ్ళు కేవలం 22, 375 ఎకరాలకు మాత్రమే సరిపోతుంది. వెద సాగు పోను మిగిలిన విస్తీర్ణానికి నారు మళ్ళు (నర్సరీ) రైతులు సిద్ధం చేసుకోవాల్సి వుంది.

సిసిఆర్‌సిల మంజూరులో జాప్యం

జిల్లాలో 2 లక్షల మందికిపైగా కౌలు రైతులు 70 శాతం వ్యవసాయ భూములను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 52 వేల మందికి క్రాప్ కల్టివేషన్ రైట్ కార్డు (సిసిఆర్‌సి) ఇవ్వాలని జిల్లా యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. సిసిఆర్‌సిలు ఉంటేనే కౌలు రైతులు వ్యవసాయ పంటల పెట్టుబడికి బ్యాంకు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఖరీఫ్ సీజన్ మొదలయినా ఇప్పటికి కేవలం 17 వేల మందికి మాత్రమే కార్డులు పంపిణీ జరిగింది. సిసిఆర్‌సిల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోంది.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి భారతీ ప్రవీణ్‌పవార్

సంక్షేమ పథకాలకు జగన్ ఫొటో తగదు

కేంద్ర ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారా అమలవుతున్న కేంద్ర సంక్షేమ పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మ వేసుకొని తమవి గా ప్రచారం చేసుకుంటున్నారని కేంద్ర ఆరోగ్య, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్ విమర్శించారు. శుక్రవారం అవనిగడ్డలోని బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో 'సేవాసుపరిపాలన పేదల సంక్షేమం' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రధానమంత్రి ద్వారా రాష్ట్రానికి గత సమితి సంవత్సరాల నుండి అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జాతీయ రహదారులు, రైల్వే ట్రాకులు, కొత్త విమానాలు వంటి అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. 2013లో డ్వాక్రా సంఘాలకు రూ.50 ఇస్తే నేడు ప్రధానమంత్రి ద్వారా ఒక్కో సంఘానికి రూ.20 లక్షలు ఇస్తున్నారన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు 90 శాతం సబ్సిడీకి కేంద్రం అందజేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం కోసం రూ.21 వేల కోట్లు ఖర్చు చేయగా, నేడు మోడీ ప్రభుత్వం రూ.1.25 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ప్రతి ఇంటికి మంచినీళ్ల,ఆయుష్మాన్ భారత్, టిడ్కో ఇళ్ల, బాలికల పోషణకు కేంద్రమే నిధులు అందజేస్తోందన్నారు. ఆ పథకాలకు మాత్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బొమ్మ వేసుకొని ప్రచారం చేయడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధికి మోడీ నాయకత్వంలో ఎంతో కృషి చేస్తోందన్నారు. కరోనా కష్టకాలంలో 220 కోట్ల వ్యాక్సిన్ అందజేయగా 98 దేశాలకు వ్యాక్సిన్ అందజేయడంతో పాటు 180 దేశాలకు మందులు ఎగుమతి చేశామన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన (మిగతా 6లో)

పది సప్లిమెంటరీలో 2385 మంది ఉత్తీర్ణత : డిఇఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): 2023 జూన్‌లో జరిగిన పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలో కృష్ణాజిల్లా లో 2385 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్య శాఖాధికారి తాహెరా సుల్తానా తెలిపారు. మొత్తం కృష్ణాజిల్లా నుండి 5880 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరయ్యారన్నారు. వీరిలో 3626 మంది బాలురు, 2254 మంది బాలికలు ఉన్నారన్నారు.. బాలుర విభాగంలో 1346, బాలికల విభాగంలో 1039 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణత 40.56 శాతంగా ఉందన్నారు. ఎవరైనా విద్యార్థులు తమ ఆన్సర్ స్క్రిప్ట్‌ను రికౌంటింగ్ చేయదలచుకుంటే సబ్జెక్టు కి రూ.500 రీ వెరిఫికేషన్ కోసం సబ్జెక్టుకి రూ.వెయ్యి సిఎఫ్ఎంఎస్ ద్వారా చలానా ఈనెల 29లోపు చెల్లించి సంబంధించిన అప్లికేషన్, హాల్ టికెట్‌ను హెచ్ఎం సంతకంతో జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం, మచిలీపట్నంలో సమర్పించాలని కోరారు. నగదు, డిమాండ్ డ్రాఫ్ట్, డిఇఒ ఆఫీస్‌కి నేరుగా పోస్ట్ చేసిన అప్లికేషన్స్ గాని అంగీకరించబడవన్నారు.

మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

బందరు ప్రభుత్వాసుపత్రి ఎదుట బంధువుల ధర్నా



...వార్త 7లో

ఆదర్శ నాయకురాలు తులసమ్మ

సంస్మరణ సభలో వక్తలు



సభలో మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు మధు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్నో కష్టనష్టాలను, దాడులను ఎదుర్కొని, మహిళా సంఘం (ఐద్వా), కమ్యూనిస్టు ఉద్యమాలకు చివరివరకు తోడుగా నిలిబడిన సంపర తులసమ్మ ఈ తరం వారికి ఆదర్శ నాయకురాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. సంపర తులసమ్మ సంస్మరణ సభ స్థానిక బాలోత్సవ్ భవన్‌లో శుక్రవారం జరిగింది. ముందుగా తులసమ్మ చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు తదితరులు పూలమాలలు ఘనంగా నివాళు లర్పించారు. సభకు రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించగా మధు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రభుత్వం, కార్పొరేట్ దోపిడీ నేపథ్యంలో దేశంలో రాజకీయ మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. పెరుగుతున్న ఉద్యమాల కారణంగా కమ్యూనిస్టు ఉద్యమానికి అనుకూలమైన రాజకీయ పరిస్థితులు రాబోతున్న తరుణంలో ఎర్రజెండాను నిలబెట్టే ప్రయత్నం చేయడమే తులసమ్మకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సంపర తులసమ్మ, తాతబ్బాయి కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంతో అండదండలనిచ్చిందని చెప్పారు. చివరి దశలోనూ వన్‌టౌన్ పార్టీ ఆఫీసు నిర్మాణానికి భూరి విరాళం ప్రకటించారని తెలిపారు. బాబూరావు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం, ఎర్రజెండా, ప్రజల కోసం తులసమ్మ చివరి వరకు నిలబడ్డారన్నారు. ఆనాడు కృష్ణలంక, వన్‌టౌన్‌లో సిపిఎంపై జరిగిన దాడుల సందర్భంలో పార్టీని రక్షించుకోవడంలో తులసమ్మ చూపిన తెగువ, పోరాట పటిమ మరువరానిదన్నారు. మహిళలకు, దుర్గగుడి చిరువ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తులసమ్మ ఎదురొడ్డి నిలిచేవారని, పోరాడేతత్వం పాత కమ్యూనిస్టుల నుంచి నేటి తరం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వైసిపి ప్రభుత్వం బిజెపికి పూర్తిగా లొంగిపోయి ప్రజలకు విద్యుత్ భారాల దగ్గర నుంచి అన్ని రకాల భారాలు మోపుతుందని అన్నారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కులవివక్షతకు వ్యతిరేకంగా పండుగలు తదితర అనేక విషయాల్లో ఆనాటి కమ్యూనిస్టు ఉద్యమం ప్రజలతో మమేకమయ్యేదని అన్నారు. ముఠా కార్మిక సంఘం నిర్మించడంలో తాతబ్బాయి, ఐద్వా ఉద్యమంలో తులసమ్మ, ఇలా అనేక మంది నాయకులు చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, పశ్చిమ, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు, జిల్లా కమిటీ కార్యదర్శి పి.కృష్ణ, తులసమ్మ కుమారుడు, ఐలు నాయకులు సంపర శ్రీను తదితరులు పాల్గొన్నారు. ముందుగా తులసమ్మపై రాసిన పాటను ప్రజానాట్యమండలి నాయకులు అప్పన్న పాడి వినిపించారు.

త్వరలో పిహెచ్‌సి, ట్రామా కేర్ సెంటర్ల నిర్మాణం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నియోజకవర్గ అభివద్ధిలో భాగంగా 65వ నెంబర్ జాతీయ రహదారిపై చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద 10 ఎకరాల విస్తీర్ణంలో జగనన్న కాలనీలు, పీహెచ్సీ సెంటర్, మరియు ట్రామా కేర్ సెంటర్ నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు. శుక్రవారం చిల్లకల్లు టోల్ ప్లాజా సమీపంలో ఉన్న 10 ఎకరాల స్థలాన్ని అధికారులతో కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 350 కుటుంబాలకు పైగా ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేసేందుకే జగనన్న కాలనీలు నిర్మాణానికి 8 ఎకరాల విస్తీర్ణం గల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన రెండు ఎకరాల స్థలంలో వత్సవాయి మండలం 2వ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం మరియు జగ్గయ్యపేట ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయినా ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందుకోసం త్వరలో స్థలాన్ని శుభ్రపరిచి టెండర్లను పిలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, నాయకులు శేషం ప్రసాద్, ఎమ్మార్వో వైకుంఠరావు, వైద్యాధికారి సుష్మ ప్రియదర్శిని, తదితర అధికారులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ఉదయభాను



తిరువూరు ఫొటోగ్రాఫర్‌కు జాతీయ స్థాయి అవార్డు

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు పట్టణానికి చెందిన కొత్తపల్లి కళ్యాణ్ జాతీయస్థాయి ఫొటోగ్రఫీ పోటిలో మూడవ అవార్డు కైవసం చేసుకున్నాడు. ఈనెల 18,19,20 తేదీలలో కేరళ కల్చర్ కథాకళి, బ్యాక్ వాటర్ పై హుసేన్ ఖాన్ మొదటి ఇంటర్నేషనల్ వర్క్ షాప్ కేరళలో జరిగింది. దీనికి వివిధ రాష్ట్రాల నుండి 33 మంది ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు. ఫ్యాకల్టీ ప్రముఖ ఫోటోగ్రాఫర్ హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు తీసిన ఫోటోలకు గాను స్పాట్ ఓపెన్ కాంపిటీషన్ లో కళ్యాణ్ కొత్తపల్లి కథకలి విభాగంలో పతకాన్ని అందుకున్నాడు. గతంలో జరిగిన జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ పోటీ ల్లో కళ్యాణ్ కు పతకాలతో పాటు, నగదు పురస్కారాలను కూడా అందు కున్నాడు. స్పాట్ ఫొటోగ్రఫీలో అవార్డు గ్రహీత గా నిలిచిన కళ్యాణ్ ను తిరువూరు ఫొటోగ్రాఫర్లు, జనసేన నియోజకవర్గ నాయకులు శుక్రవారం అభినందించారు.



.నివాళులర్పిస్తున్న నాయకులు

మల్లికార్జునరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-నందిగామ : రైతు నాయకులు,సూపర్ బజార్ మాజీ చైర్మన్, సీనియర్ టిడిపి నాయకులు రాటకొండ మల్లికార్జునరావు(మల్లయ్య) మూడవ వర్ధంతి కార్యక్రమం, సంతాప సభ శుక్రవారం హనుమంతుపాలెంలో నిర్వహించారు. హనుమంతుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు నెట్టెం రఘురాం, దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మల్లయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, మండల అధ్యక్ష కార్యదర్శులు వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరరావు ,మల్లయ్య కుటుంబ సభ్యులు రాటకొండ చంద్రం, వెంకట్రావు, గిరి, యార్లగడ్డ కిషోర్ పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ 18 వ వార్డులో ఎస్.కె సైదా మతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా పథకం కింద మట్టి ఖర్చు నిమిత్తం 10,000 రూపాయలు 18 వ వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రెటరీ వెంకట్రావు వాలంటీర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



'భవిష్యత్తుకు గ్యారంటీ' పై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మైలవరం లోని ఆరో వార్డులో భవిష్యత్తు గ్యారంటీ పై మహిళలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డబ్బా మాటలు చెబుతూ కాలం వెల్లబుస్తున్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టంకటేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మైలవరంలో పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వానంగా ఉందని, ఏ వీధి చూసినా దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్ కాలనీలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావులు నిర్వహించారు. వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ దుర్మార్గపు పాలన గురించి వివరించి, అదేవిధంగా టిడిపి వస్తే సామాన్య ప్రజానీకానికి జరిగే మేలులను వివరించి, తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించమని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకష్ణ,12 వ వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైద, వార్డు కౌన్సిలర్ లు కన్నెబోయిన రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మైలవరంలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఉమామహేశ్వరరావు



తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందాలి

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రతి రైతు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడిని పొందాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సహా విస్తీర్ణ సంచాలకులు డాక్టర్ బి ముకుందరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మండలంలోని కన్నె వేడు గ్రామంలో కషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో వారి ద్వారా లబ్ధి పొందిన రైతు పొలాలను సందర్శించి పెట్టుబడి, దిగుబడులను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇదియోఫియా బందం కన్నెవీడు రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిఎంవి ప్రసాద్ రావు, శివ ప్రసాద్, ఇందూరి వెంకటరెడ్డి, కే లక్ష్మీ కళ రాజశేఖర్, జస్వంత్ రెడ్డి, ఆర్ ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

గరికపాడు కేవీకేను సందర్శించిన ఇథియోపియా బృందం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఆచార్య. ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సహ విస్తరణ సంచాలకులు డా.బి.ముకుందరావు అధ్యక్షతన ఇథియోఫియా శాస్త్రవేత్తల బృందం శుక్రవారం గరికపాడు డా.కె.యల్. రావు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్తలు కె.వి.కె లో జరుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెజెన్టేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఇథియోఫియా బందం మరియు కేవీకే శాస్త్రవేత్తలకు ముఖాముఖి కార్యక్రమం జరిగింది. క్షేత్ర సందర్శన ద్వారా కె.వి.కె అభివద్ధి కార్యక్రమాలను ఇథియోపియా బందం ప్రత్యక్షంగా వీక్షించింది. ఈ సందర్శన ద్వారా తాము కేవీకే ద్వారా రైతులకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నామని, అందులో రైతుభరోసా కేంద్రాల పనితీరు అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అనంతరం కన్నె వీడు గ్రామములో కేవీకే ద్వారా లబ్ది పొందిన రైతుల పొలాలను సందర్శించి పెట్టుబడి మరియు దిగుబడుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో డా.జి. ఎం.వి.ప్రసాద రావు, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్, శాస్త్రవేత్తలు డా.పి.ఎస్.శివప్రసాద్, డా.ఇందూరి వెంకటరెడ్డి, డా.ఎస్. రాజశేఖర్, డా.కె.లక్ష్మి కళ, డా.టి.జస్వంత్ రెడ్డి పాల్గొన్నారు.



మాగం రాజేష్ మృతి బాధాకరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యకర్త, భగత్ సింగ్ వీరాభిమాని మాగం రాజేష్ (42) శుక్రవారం ఉదయం ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, యువనాయకులు సామినేని ప్రశాంత్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట పట్టణం కోదాడ రోడ్డు నందు ఉన్న వారి నివాసానికి వెళ్లి వారి భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మాగం రాజేష్ ఆకస్మిక మతి అత్యంత బాధాకరమని, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మాగం రాజేష్ మతి పార్టీకి తీరని లోటు అన్నారు.

'జగనన్న సురక్ష' తో అర్హులందరికీ లబ్ధి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రేషన్ కార్డులు, పెన్షన్ల కోసమే గతంలో ఉద్యమాలు జరిగేవని అలాంటిది జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి వివక్ష లేకుండా పౌర సేవలు అందించగలుగుతున్నామని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిల్లకల్లు ఎండిఓ కార్యాలయం నందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ జగనన్న సురక్ష ప్రారంభ కార్యక్రమంలో ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో శాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేసిన జగనన్న ప్రభుత్వం అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ 'జగనన్న సురక్ష' ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టనుందన్నారు. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని గుర్తించి సమస్య పరిష్కారానికి కావల్సిన పత్రాలు సేకరిస్తారని, వారికేమైనా కుల, ఆదాయ, జనన మొదలైన సర్టిఫికెట్లు అవసరమైతే వాటికి అవసరమైన పత్రాలను తీసుకుని దరఖాస్తులను దగ్గరుండి పూర్తి చేస్తారని తెలిపారు. రాష్ట్రంలోని 5.3 కోట్ల మంది పౌరులకు చేరువయ్యేలా 1.6 కోట్ల కుటుంబాలను సందర్శిస్తూ, జూలై 1 నుంచి ఈ కార్యకమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, నాయకులు శేషం ప్రసాద్, పంచాయతీ విస్తరణ అధికారి బాణావతి సాంబశివరావు పాల్గొన్నారు.



రహదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రహదారుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా భావించి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆయన రోడ్డు భద్రత కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రవాణా, పోలీసు, ఆర్టీసీ, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు కషి చేయాలని సూచించారు. రిపోర్టుల ప్రకారం ద్విచక్ర వాహనాలలో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులోనూ యువత మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ విలువైన తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రమాదాల నివారణకు రవాణా, పోలీసు అధికారులు నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహిస్తూ డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులను నమోదు చేయాలని సూచించారు. తరచుగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి ఆ ప్రాంతాలలోని ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి తదుపరి ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా యువతకు, ఆటో డ్రైవర్లకు జీవితం విలువ తెలియ చెప్పాలని సూచించారు. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి వెంబడి గ్రామాల పరిధిలోని ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా ఉండటానికి ఆయా ప్రాంతాల రహదారి పక్కన ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల అధికారులకు సూచించారు. మచిలీపట్నంలోని ప్రధాన రహదారులపై పశువులు నిత్యం సంచరిస్తున్నాయని, వాటి యజమానులను హెచ్చరించిన అనంతరం అశ్రద్ధ చేసే వారికి జరిమానాలు విధించాలని కమిషనర్ ను ఆదేశించారు. స్కూల్ బస్సుల ఫిట్నెస్ పై కలెక్టర్ రవాణా అధికారులను ఆరా తీయగా జిల్లాలో 695 స్కూలు బస్సులకు గానూ 592 బస్సులకు ఫిట్నెస్ సరిగా ఉందని, 100 బస్సులు మరమ్మతులు చేసుకోవలసి ఉందని వివరించారు. మూడు బస్సులు అన్ ఫిట్ గా తేలినట్లు కలెక్టర్ కు జిల్లా రవాణా అధికారి తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆర్.శ్రీహరి బాబు, జిల్లా రవాణా అధికారి సీతాపతి, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, జిల్లా ప్రజా రవాణా అధికారిణి ఏ.వాణిశ్రీ, డిపిఓ నాగేశ్వర నాయక్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.

వరి రకాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ పరిశోధనస్థానం, మచిలీపట్నం ప్రధాన శాస్త్రవేత్త డా. ఎం.గిరిజా రాణి అధ్వర్యంలో శుక్రవారం మచిలీపట్నం మండలం లోని దత్తత గ్రామమైన రుద్రవరం లో సార్వాకు అనువైన వరి రకాలపై అవగాహన కల్పించారు. చౌడు భూముల్లో ఎంటియు 1061 కి ప్రత్యామ్నాయం గా ఎంసిఎం 100(పాండు రంగ) బిపిటి 5204 కి ప్రత్యామ్నాయం గా ఎంసిఎం-103 రకం చిరు ప్రదర్శన రకం ఎంసిఎం 125 గురించి తెలియ జేసీ ఆ రకాలను రైతులకు క్షేత్ర ప్రదర్శనకు ఇచ్చారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ పరిశోధనస్థానం, మచిలీపట్నం ప్రధాన శాస్త్రవేత్త డా.ఎం.గిరిజా రాణి, మండల వ్యవసాయ అధికారి డి హారిక,గ్రామ వ్యవసాయ సహాయకుడు బాలాజీ,రుద్రవరం గ్రామ పార్టీ ఇంచార్జీ అంగడల ఫణి కుమార్ గ్రామ పెద్దలు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

ఈ కేవైసీ పూర్తి అయితే 14వ విడుత పీఎం కిసాన్ నిధులు : మచిలీపట్నం మండలంలోని రుద్రవరం గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు(రె), మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో గ్రామ వ్యవసాయ సహాయకుడు బాలాజీ రైతులకు పీఎం కిసాన్ ఈ కేవైసీ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. హారిక మాట్లాడుతూ మండలంలో ఇంకా పీఎం కిసాన్ ఈ కేవైసీ పూర్తి కానీ వారు 1570 మంది ఉన్నారని వారు ఈ నెలాఖరులోగా బయోమెట్రిక్ లేదా ఫేస్ ఆథెంటికేషన్ ద్వారా ఈ కే వై సీ పూర్తి చేసుకోవాలన్నారు. పీఎం కిసాన్ ఈ కేవైసీ అవ్వని యెడల 14వ విదుత నగదు జమ అవ్వదని కావున రైతులందరూ తపని సరిగా ఈ నెల చివరి కల్లా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు(రె) రేణుక, మండల, వ్యవసాయ సహాయకుడు ఏ బాలాజీ రుద్రవరం గ్రామ పార్టీ ఇంచార్జీ ఏ ఫణి కుమార్ , గ్రామ పెద్దలు,గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న దృశ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన కుంపటి జాయ్(26) గురువారం రాత్రి 216 జాతీయ రహదారిపై జలగలగండి కాలనీ దగ్గర్లో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లంకపల్లి గ్రామస్తులు జాయిని ఢీకొన్న కంటైనర్ వాహనాన్ని వెంబడించి మోపిదేవి వద్ద అడ్డగించారు. గూడూరు పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో ఎంతో చలాకీగా ఉండే జాయ్ మృతిచెందాడనే అనే విషయం తెలియడంతో గ్రామంలో ఒకసారి విషాదఛాయలు నెలకొన్నాయి. లంకపల్లి గ్రామంలోని నాలుగు గూడాలకు చెందిన మహిళలు, గ్రామస్తులు ఒక్కసారిగా శుక్రవారం సాయంత్రం చల్లపల్లి మచిలీపట్నం మధ్య లంకపల్లి వద్ద 216 జాతీయ రహదారిపై బైటాయించి మతుడి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ రహదారికి అడ్డంగా కూర్చున్నారు. చల్లపల్లి మచిలీపట్నం మధ్య కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. రహదారిపై అడ్డంకులు తొలగించేందుకు చల్లపల్లి సిఐ బీవీ రవి కుమార్, ఘంటసాల ఎస్సై కూచిపూడి శ్రీనివాస్ మహిళలతో పలుదాపాల చర్చలు జరిపినప్పటికీ ఫలించలేదు. మహిళలు రహదారి అడ్డగింపును కొనసాగించారు.

సహజ ఎరువుల వాడకంతో అధిక దిగుబడులు



ప్రజాశక్తి-పమిడిముక్కల : వరి సాగులో సేంద్రియ ఎరువులను వినియోగించటం ద్వారా అధిక దిగుబడులు సాధించొచ్చునని జిల్లా రీసోర్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతిరమణ అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని మేడూరు గ్రామ సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు వివిధ పంటల సాగుపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరమణి మాట్లాడుతూ తాడంకి, మంటాడ, మేడూరు తదితర గ్రామాలోల వరి సాగు ఎక్కువగా ఉందన్నారు. ఎరువులు పురుగు మందులు పంట సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భారతదేశం ఎక్కువగా వ్యవసాయ దేశమని, అత్యధిక దిగుబడులు సాధించటానికి సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. జింకు పొటాషియం సరిపడా మోతాదుల్లో వాడాలని ఆమె సూచించారు. ఆవు పేడ ఎరువులు సహజ ఎరువులు ఎక్కువగా వాడాలన్నారు. ఎడిఎ శ్రీనివాస్ వ్యవసాయ అధికారి పద్మజ, పమిడిముక్కల మండల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి, వైసిపి నాయకులు గురికపూడి బుజ్జి, ఉయ్యూరు కృషి విజ్ఞాన కేంద్రం సంచాలకులు సుబ్బరామి పాల్గొన్నారు.

213 పిఎసిఎస్‌ల కంప్యూటరీకరణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో 213 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కంప్యూటరీకరణకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. కంప్యూటరైజేషన్ ఆఫ్ పిఎసిఎస్ ప్రాజెక్టు అమలు జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్లో జరిగింది.రు.8.33 కోట్లతో జిల్లాలో 213 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను కంప్యూటరీ కరణ చేయుటకు చర్యలు చేపట్టు టకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ క్రింద కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రు.2516 కోట్లతో 97 వేలకు పైగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటరీరణ ప్రాజెక్టు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా మన రాష్ట్రంలో కూడా 2037 పిఎసిఎస్ లను కంప్యూటరీకరణ చేపట్టారని అన్నారు. కష్ణా జిల్లాలో 213 పిఎసిఎస్ల కంప్యూటరీకరణ 8.33 కోట్లతో చేపడుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు వ్యయంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30% , నాబార్డు 10 శాతం భరిస్తాయన్నారు. ఒక్కొక్క పిఎసిఎస్ లో కంప్యూటరీకరణకు దాదాపు 4 లక్షల వరకు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, కమిటీ సభ్య కన్వీనర్/ కేడీసీసీ బ్యాంక్ సీఈవో ఏ శ్యాం మనోహర్, సభ్యులు నాబార్డ్ డీడీఎం మిలింద్ చౌలాస్కర్, డిసిఒ ఫణికుమార్, ఆప్కాబ్ డిపిడిఎం డి సింధుజ, కమిటీలో సభ్యులైన పిఎసిఎస్ ల కార్యదర్శులు వీ కళ్యాణ్, జె కష్ణ శంకర్, జి లోకేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

75వ రోజు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛ చల్లపల్లి, చల్లపల్లి యార్లగడ్డ శివరాం ప్రసాద్ జూనియర్సు కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గంగులవారి పాలెం రోడ్ లోని గస్తీ గది వద్ద ప్రారంభించిన మజ్జిగ పంపిణీ శుక్రవారం 75వ రోజుకు చేరింది. మన కోసం మనం ట్రస్ట్ ఉద్యోగులు, కీ.శే. పల్నాటి సుభద్రమ్మ గారి జ్ఞాపకర్థం భర్త మల్లిఖార్జునరావు, కుమారుడు భాస్కర్..అన్నపూర్ణ దంపతులు సహకారం అందించారు.స్వచ్ఛ కార్యకర్త ప్రాతూరి శాస్త్రి...బీడీఆర్ పర్యవేక్షణలో స్వచ్ఛ కార్యకర్తలు.. పూర్వ విద్యార్థులు డాక్టర్ మాలెంపాటి గోపాల కష్ణయ్య, పైడిపాముల కష్ణకుమారి(సర్పంచ్), నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, దేసు మాధురి, మెండు శ్రీను, రాయపాటి రాధాకష్ణ, రాయపాటి విజయ రమ, రాయపాటి మోహన్, కొర్రపాటి వీరసింహుడు, ఘంటా లీలాకష్ణ, కస్తూరి విజయ్, విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు, తాడికొండ చిన్నా(ఎంపీటీసీ), ట్రస్ట్ ఉద్యోగులు తదితరులు పాల్గొని సేవలు అందించారు. ప్రాతూరి శాస్త్రి గారి తనయుడు, ఎన్నారై ప్రాతూరి శివరామకష్ణ మజ్జిగ పంపిణీలో పాల్గొని సేవలు అందించారు.

ఇసుక అక్రమ రవాణా నిరూపిస్తాం : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో మట్టి ఇసుక అక్రమ రవాణా ఎక్కడ జరుగుతుందో ఆధారాలతో సహా నిరూపిస్తామని, రాజీనామాకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యేకు టిడిపి అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు సవాల్ విసిరారు. ఘంటసాల నుండి కోడూరు వరకు ఏ గ్రామంలో చూపించాలో చెప్పాలని విమర్శించారు. మండలి బుద్ధ ప్రసాద్ పై ఎమ్మెల్యే రమేష్ బాబు చేసిన వ్యాఖ్యలపై టిడిపి నాయకులు స్పందించి టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తమ ప్రభుత్వంలో ఇసుక మట్టి అక్రమ రవాణా అసలు జరగలేదని అలా జరిగినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే రాజీనామా చేస్తానని అనడానికి ఆహ్వానిస్తున్నామన్నారు. రాత్రి పగలు అనే సమయం లేకుండా ఎప్పుడు వచ్చినా ఎమ్మెల్యే కి అక్రమ రవాణా రుజువు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఘంటసాల రాజమోహరావు, మండలి రామ్మోహనరావు, ఎలవర్తి చిన్న పాండురంగారావు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తండు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

కౌలు రైతుకార్డులపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో కౌలు రైతుల కార్డుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణ కౌలు రైతుల కార్డులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఏ డి ఏ జెఎస్ జయప్రద, ఏవో షారమ్మ, వ్యవసాయ శాఖ రైతు భరోసా కేంద్రం సిబ్బంది వీఆర్వో గ్రామ కార్యదర్శి కౌలు రైతులు పాల్గొన్నారు.

ఎంఇఒలకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలం విద్యాశాఖ అధికారులను యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించార.ు ఎంఈఓ1 ఎన్ శివశంకరరావు ఎంఈఓ-2 గా నూతనంగా నియమితులైన అన్నపురెడ్డిలను ఎంఈఓ కార్యాలయం వద్ద యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీకాంత్ గౌరవ అధ్యక్షులు పసుపులేటి ఆంజనేయులు ఆధ్వర్యంలో శాలువలు పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు ఎన్ ఆర్ కే ప్రసాద్, కార్యదర్శి సింహాద్రి శ్రీనివాసరావు, కోశాధికారి బండి రెడ్డి శివరామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎంఇఒను సత్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - మైలవరం : కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, కేశినేని శివనాద్(చిన్ని) ఆధ్వర్యంలో ఆదివారం నూజివీడు రోడ్ లోని సీఎంఆర్ కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం శుక్రవారం తెలిపింది. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ శిబిరంలో క్యాన్సర్ స్క్రీనింగ్, ఉచిత కంటి పరీక్షలు, దంతాలు, దీర్ఘకాలిక వ్యాధులైన బిపి, షుగర్ మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రారంభిస్తారని, నియోజవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏసిపి ఎం. రమేష్

1500 మందికి అన్నదానం

ప్రజాశక్తి - మైలవరం : వేసవిలో ప్రజల దహార్తిని తీర్చేందుకు స్థానిక లకిరెడ్డి హనీమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ముగింపు సందర్భంగా శుక్రవారం 1500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని మైలవరం ఏసిపి ఎం. రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని పేదలకు అన్నదానం చేయటం, నెల రోజులకు పైగా ప్రజల దాహార్తిని తీర్చటం అభినందనీయ మన్నారు. రాబోవు రోజుల్లో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పలువురు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. అనంతరం ఈ కార్యక్రమా నికి సహకరించిన పలువురు దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆలమూరి చంద్రశేఖర్, ఐ నీడ్స్ పుల్లారెడ్డి, పాల నారాయణరెడ్డి, కాజా మనోహర్, మసనం సుధాకర్, మల్లికార్జున్ రెడ్డి, డిటిడిసి మల్లికార్జున రావు, సిహెచ్ సతీష్ కుమార్ రెడ్డి, భవ్యశ్రీ, సత్యనారాయణ, మురళి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంపత్‌కు సిఎం అభినందన

ప్రజాశక్తి -నందిగామ : సివిల్స్‌లో 805వ ర్యాంకు సాధించిన నందిగామకు చెందిన మన్నెం సుజిత్ సంపత్‌ను శుక్రవారం సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు మండలం, మల్లెలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి శుక్రవారం అధికారుల, ప్రజా ప్రతినిధులతో కలిసి శుక్రవారం నిర్వ హించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ను ఆయన ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంఎసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జడ్పిటిసి యర్రమల రామ చంద్రారెడ్డి, మల్లేల పీఏసీఎస్ చైర్మన్ కలకొండ రవికుమార్, గ్రామ సర్పంచ్ వంగూరి మరియమ్మ, ఎంపి డిఓ నాగేశ్వరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



నందిగామలో రహదారులు జలమయం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలో ప్రధాన రహదారులు కొద్ది పాటి వర్షానికే చెరువులు తలపిస్తున్నాయి. పాత బస్టాండ్, బుడబుక్కల కాలనీ, బిసి కాలనీ, డివిఆర్ కాలనీ లలో అంతర్గత రోడ్లు బురదమయం అవుతున్నాయి. పాత బస్టాండ్ సెంటర్ లో 65వ నెంబరు జాతీయ రహదారి వర్షపు నీరు నిలుస్తుండటంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ద్విచక్రవాహనాలు నీటిలో కూరుకుపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. నందిగామ మున్సిపాలిటీలో కొద్దిరోజుల క్రితం గాంధీ సెంటర్ నుండి చందాపురం ఫ్లైఓవర్ వరకు , గాంధీ సెంటర్ నుండి రామన్నపేట రోడ్డు నందు గల ఫ్లైఓవర్ వరకు రోడ్ల మరమ్మత్తులు , విస్తరణ నిమిత్తం చేసే అభివద్ధి పనులలో భాగంగా రోడ్లకు ఇరువైపులా గల మురుగునీటి కాలువలను పూడ్చివేశారు. దీంతో మురుగు నీరు రోడ్లపై పారుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విస్తరణ పనులు చేపట్టి నాలుగు నెలలు గడుస్తుండటం తో పాటు వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సైడ్ డ్రెయినేజీ లు నిర్మించటం లేదు. మునిసిపల్ అధికారులు , పాలకులు మురుగునీటి వ్యవస్థ పై దష్టి పెట్టకపోవడం వలన కొద్దిపాటి వర్షానికి కూడా పట్టణం లో గల రోడ్లన్నీ వరద ప్రవాహాలను తలపిస్తున్నాయి. ఈ నీటి కారణంగా రోడ్లపై ఉన్న గుంటలను మరియు ఎత్తు పల్లాలను వాహనదారులు గమనించకపోవడం వలన వివిధ ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత సిబ్బంది ఇప్పటికైనా స్పందించి రోడ్డు నిర్మాణ పనులతో పాటు మురుగునీటి వ్యవస్థను నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు.



నందిగామలో జలమయమైన రహదారులు



కంచికచర్లలో భారీ వర్షం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం లో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు ఏకధాటిగా వర్షం కురవటంతో కాలువల్లో చెత్తా చెదారం కొట్టుకుపోయింది. భారీ వర్షానికి జుజ్జూరు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ జలమయమయ్యాయి. అంతర్గత రహదారులపై వర్షం నీరు ప్రవహిస్తోంది. నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం చల్లబడిందని జనం అంటున్నారు. ఇదిలా ఉండగా గురువారం, శుక్రవారం మెట్ట పొలాల్లో విత్తన ప్రత్తి విత్తనాలు మెలకెత్తుతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పెసర, మినుము, మొక్కజొన్న పంటలు సాగు చేయటానికి రైతులు సిద్ధమయ్యారు.

నవోదయ ప్రవేశపరీక్షలో ప్రతిభ



ప్రజాశక్తి - తిరువూరు : నవోదయ విద్యాల యంలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో తిరు వూరు విద్యార్థి కోచింగ్ సెంటర్ విజయ కేతనం ఎగుర వేశారు. భవ్య, జాహ్నవి లు అర్హత సాధించినట్లు కోచింగ్ సెంటర్ ప్రినిపాల్ శిరీష తెలిపారు. ఈసందర్భంగా బాలిక లను ఆమె శుక్రవారం అభినందించారు.

జేఈఈ ర్యాంకర్‌కు సత్కారం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : దేశంలో ఐఐటీలు ఇతర విద్యాసంస్థల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కొండపల్లికి చెందిన మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగాల రాము కుమారుడు రాగాల నిఖిల్ జాతీయ స్థాయిలో ఎస్టీ విభాగంలో 317వ ర్యాంకు సాధించిన సందర్భంగా పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు వారి స్వగృహంలో ఘనంగా సత్కరించినట్లు డిసిసి అధ్యక్షులు బొర్రా కిరణ్ తెలిపారు. నిఖిల్‌ను కాంగ్రెస్ పార్టీ తరుపున పిసిసి ఉపాధ్యక్షులు ధనేకుల మురళీమోహన్‌రావు పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాస్ అభినందనలు తెలిపారు.



రాగాల నిఖిల్‌ను అభినందిస్తున్న గిడుగు రుద్రరాజు

విద్యుత్ భారాలు రద్దు చేయకుంటే ఉద్యమం ఉధృతం

- 30న విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు
- 20వ డివిజన్ పోరుబాట పాదయాత్రలో కాశీనాథ్



మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజలపై మోపిన విద్యుత్ భారాలను ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతంచేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. విద్యుత్ పోరుబాట పాదయాత్ర కార్యక్రమం సిపిఎం ఆధ్వర్యంలో కృష్ణలంక 20వ డివిజన్‌లో శుక్రవారం జరిగింది. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ...విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ. వెయ్యి కోట్ల భారాలను కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై రుద్దాయని విమర్శించారు. ఈ భారాలకు వ్యతిరేకంగా ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు, వివిధ రూపాల్లో ఆందోళనలు జరుగుతున్నాయని, వీటిల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలపాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన విద్యుత్ భారాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మరో విద్యుత్ పోరాటానికి (బషీర్‌బాగ్ తరహాలో) ఉద్యమం చేయడానికి సిద్ధమవుతామని హెచ్చంరించారు. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలి, స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలని, ఇతర భారాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్మార్ట్‌మీటర్లు పెట్టేందుకు అధికారులు వస్తే వ్యతిరేకించాలని ప్రజలను కోరారు. ప్రజలకు సిపిఎం పార్టీ అండగా వుంటుం దన్నారు. ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలకు ట్రిబుల్ షాక్ ఇవ్వడంతో జనం గగ్గోలు పెడుతున్నారనీ, నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు న త వం త వం వు తం ంటే పట్టించుకోకుండా కరెంట్ ఛార్జీలు పెంచడం గర్హణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల కష్ణ, నగర నాయకులు లక్ష్మీనారాయణ, కోరాడ రమణ, చంద్రశేఖర్, జి.కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోకుంటే విద్యుత్ ఉద్యమం ఉధృతం: విద్యుత్ పోరు బాట పాదయాత్రలో పుప్పాల కృష్ణ

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోకుంటే మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తోందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి కృష్ణ హెచ్చరించారు. కృష్ణలంక 22వ డివిజన్లో విద్యుత్ పోరు బాట పాదయాత్ర కార్యక్రమం శుక్రవారం జరిగింది. నాయకులు, కార్యకర్తలు డివిజన్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తూ పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి కృష్ణ మాట్లాడుతూ... పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరిం చుకోవడంతో పాటు స్మార్ట్ మీటర్లను రద్దు చేసుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ సంస్కరణలో భాగంగా విద్యుత్ భారాలను మోపడానికి చివరకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో సైతం వెనుకంజ వేస్తే రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం మోడీ ప్రభుత్వానికి లొంగిపోయి ప్రజలపై భారాలు మోపడానికి సిద్ధమయిందని విమర్శించారు. దీని వల్ల రాష్ట్ర ప్రజలకు ఎంతో నష్టదాయకమని తక్షణం పెంచిన విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చార్జీలను ఉపశమంచకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నెల 30న విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద జరుగుతున్న ధర్నాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, నాయకులు తాతా సాంబయ్య, వాజా శ్రీనివాసరావు, టీ తాండవ కష్ణ , విజ్జి దమయంతి, బత్తుల తవిటమ్మ, టి సూరిబాబు, కే ఆనంద్‌చ విజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు



విద్యుత్ చార్జీలను తగ్గించాలని రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్‌టిసి డిపో వద్ద గల భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో శుక్రవారం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనెపూడి శంకర్, తెలుగు దేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దోనెపూడి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ ఛార్జీలను పెంచి ప్రజల పై భారలను మోపుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజలు పనులు, వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న వారి పై కరెంట్ సర్దుబాటు చార్జీలంటూ ఇతరత్రా పేర్లతో వందలలో వస్తున్న బిల్లులు మే నెల నుండి వేలలోకి కరెంట్ బిల్లులు పెంచటంతో ప్రజలు లబోదిబోమంటున్నారని అన్నారు. మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలపై భారలను మోపుతూ విద్యుత్ ఛార్జీల పేరుతో కూడా ప్రజలను బాదుడే బాదుడే బాదుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికే టిడ్కో ఇండ్లను లబ్దిదారులకు అందించాలని ఆందోళనలు చేస్తున్నా ప్రజలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. వెంటనే టిట్కో ఇండ్లను లబ్దిదారులకు అందించాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలన్నారు. జగ్గయ్యపేట సిపిఐ పార్టీ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ తరపున షేక్ కాజా సైదా తదితరులు రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొన్నారు.

పరిపాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలు

జగనన్న సురక్షపై వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజబాబు

సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ అధికారులతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి 2019లో ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. స్పందనలో పరిష్కారం కానీ సమస్యలు నేరుగా ముఖ్యమంత్రి ద్వారా పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారుఏ. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు పథకాలు పొందలేక మిగిలిపోయి ఉంటే వారిని గుర్తించి పరిష్కారానికి ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం నెలరోజుల పాటు నిర్వహించనున్నారన్నారు. జిల్లాలో ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కూడిన బృందం శుక్రవారం నుండి ప్రతి ఇంటిని సందర్శిస్తారన్నారు. అర్హులై ఉండి ఎవరైనా లబ్ధి అందని వారు ఉంటే గుర్తించి సమస్య పరిష్కారానికి కావాల్సిన పత్రాలను సేకరిస్తారన్నారు. ధ్రువీకరణ పత్రాలు అవసరమైతే వాటిని పొందటానికి ప్రతి సచివాలయ పరిధిలో నిర్ణయించిన తేదీ నాడు జగనన్న సురక్ష శిబిరం ఏర్పాటు చేస్తారనానరు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ ఎం వెంకటేశ్వర్లు, ముడ చైర్పర్సన్ బి. నాగ లక్ష్మి దుర్గ భవాని, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, కే ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణ రెడ్డి, జడ్పీ సీఈవో జ్యోతి బసు, డి ఎల్ డి వో సుబ్బారావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఏ శ్రీనివాసరావు, వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం : కైలే

ప్రజాశక్తి-పెదపారుపూడి

పరిపాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టడం కోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కైలే అనిల్ కుమార్ పెదపారుపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ పరిపాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, జెడ్పీటీసీ సభ్యులు మండల దేదీప్య, ఎంపీడీవో పి.సీతామహాలక్ష్మి, వైస్ ఎంపీపీ పద్మ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉప్పాలకు ఎమ్మెల్యే వసంత నివాళి

ప్రజాశక్తి-పెడన

ఇటీవల అనారోగ్యంతో మరణించిన కృష్ణాజిల్లా డీసీఎంసీ మాజీ చైర్మన్ ఉప్పాల రాంప్రసాద్ చిత్రపటానికి మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు పెడన మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలోని రాంప్రసాద్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా చైర్‌పర్సన్ ఉప్పాల హారిక రాము దంపతులతో కాసేపు మాట్లాడారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మైలవరం జెడ్పీటీసీ సభ్యులు, వైస్ ఛైర్‌పర్సన్ జి.శ్రీదేవి మైలవరం ఎంపీపీ ఐ.స్వామి, రెడ్డిగూడెం ఎంపీపీ నాయుడు, జి కొండూరు ఎంపీపీ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గానాల రామమూర్తి 86వ వర్ధంతి

గుడివాడ : విశ్వబ్రాహ్మణ ఉద్యోగ, సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో పండిట్ గానాల రామమూర్తి 86వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక బంటుమిల్లిరోడ్డులోని పోతులూరి వీరబ్రహ్మం దేవస్థానంలో విశ్వబ్రాహ్మణ పితామహుడు పండిట్ గానాల రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ, దేవస్థానం ఉపాధ్యక్షుడు యలమర్తి కోటేశ్వరరావు, నాయకులు వలభపురపు కృష్ణాకిషోర్, మహేశ్వరం సత్యనారాయణ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

అమెరికాలో 'తానా' సభలకు ఆళ్ల పయనం

ప్రజాశక్తి-గన్నవరం, పెదపారుపూడి

జూలై 7,8,9 తేదీల్లో అమెరికా దేశం పెన్సిల్వేనియా రాష్ట్రంలోని ఫిలాడెల్ఫియాలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం-తానా మహాసభలకు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అతిథిగా



గన్నవరం ఎయిర్‌పోర్టులో ఆళ్ల దంపతులు

హాజరుకానున్నారు. తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి ద్వారా అందిన ఉత్తర్వుల ప్రకారం ఆయన అమెరికా బయలుదేరారు. ఆళ్ల దంపతులు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీ మీదుగా అమెరికా పయనమయ్యారు. ఈ సందర్భంగా గన్నవరం ఎయిర్ పోర్టు లో రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ "ఆళ్ళ" దంపతులను దశ్శాలువాతో సత్కరించి పూల బొకేలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. రంగన్న గూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ పట్టభద్రులు, జలవనరుల రంగ నిపుణులు, రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ సభ్యునిగా పనిచేసి రాష్ట్రంలోని 13 జిల్లాల్లో నీటి యాజమాన్యంలో రైతుల భాగస్వామ్యం కోసం విశేష సేవలను ఆళ్ల అందించారన్నారు. తానా మహాసభల్లో రైతు విభాగంలో నీటి ప్రాముఖ్యత,నీటి వినియోగంపై ప్రసంగించే అవకాశం రావడం మా గ్రామానికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు ఆలపాటి శ్రీ దివ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కసుకుర్తి అర్జునరావు, వెనిగళ్ళ జ్ఞాన శేఖర్,కసుకుర్తి వేణు బాబు తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** కృష్ణాడెల్టా డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ గుండపనేని శ్రీనివాసరావు, కౌలూరి రాజ చంద్రమౌళి, చెన్నుపాటి శ్రీధర్ తదితరులు ఆళ్ళ" దంపతులను సత్కరించారు. మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు బొర్రా అశోక్ కుమార్, తుమ్మల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాలో పాలకవర్గం విఫలం : బొడ్డు వేణు

ప్రజాశక్తి-పెడన

పురపాలక సంఘ పాలకవర్గం పారిశుధ్య నిర్వహణలో, మంచినీటి సరఫరాలో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు విమర్శించారు. శుక్రవారం తన నివాస గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిధులను పక్కదారి పట్టించారని ఆరోపించారు. వేసవిలో తీయాల్సిన డ్రెయినేజీల్లోని సిల్ట్‌ని నేటి వరకు తీయకపోవడంతో మురుగునీరు రోడ్లపై పారుతోందన్నారు. ఇటీవల రాజీనామా చేసిన మున్సిపల్ చైర్మన్ పనితీరు అద్భుతమని పొగిడిన మంత్రికి పెడనలో అధ్వానంగా ఉన్న పారిశుధ్యం కనిపించక పోవటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గత సంవత్సరం నేతన్న నేస్తం పథకం పంపిణీ సందర్భంగా పెడన ముఖ్యమంత్రి జగన్ వచ్చినందున పురపాలక సంఘం నిధులు రూ.25 లక్షలలు అడ్డదారిలో ఖర్చు పెట్టారని ఆరోపించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారన్నారు. 79 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందిలో ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియటం లేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు అనుముల పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు పుట్టగుంట రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్‌తో గన్నవరం


సిఐకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీ, పుట్టగుంట

శాసనసభ్యులు వల్లభనేని వంశీ శుక్రవారం హనుమాన్ జంక్షన్‌లో భేటీ అయ్యారు. సతీష్ నివాసంలో అల్పాహారం అనంతరం జంక్షన్‌లో నిర్మిస్తున్న పోలీసు సర్కిల్ కార్యాలయానికి సతీష్ కుమార్ ఇచ్చిన రూ.5 లక్షల చెక్కుని వంశీ చేతుల మీదుగా సీఐ నవీన్ నరసింహమూర్తికి, కమిటీ సభ్యులు నక్కా గాంధీ, అవిర్నేని శేషగిరిరావు, యర్రంశెట్టి రామాంజ నేయులుకు అందజేసారు. జెడ్పీటీసీ సభ్యురాలు గంగాభవాని, ఎంపీపీ నగేష్, కిరణ్ మూర్తి పాల్గొన్నారు

రైతులకు సకాలంలో పంట రుణాలు

అగినపర్రు కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్

ప్రజాశక్తి-పమిడిముక్కల

ప్రస్తుతం ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులకు పంటల సాగునకు అవసరమైన రుణాలను అందజేస్తున్నామని పమిడిముక్కల మండలంలోని అగినపర్రు కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు



అందుబాటులో ఉంటున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికె) ద్వారా రైతులకు అవసరమైన విత్తనం నుంచి విక్రయం వరకూ అన్ని రకాల వ్యవసాయ సేవలను అందుతున్నాయన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గడపగడప కార్యక్రమంలో ద్వారా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోని ప్రజానీకానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషిచేస్తున్నారన్నారు. కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరావు ఆధ్వర్యంలో రైతుల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తున్నామన్నారు. అగినపర్రు, మామిడిపల్లి, పెనుమత్స తదితర గ్రామాలకు రైతులకు సకాలంలో రుణాలను అందజేస్తున్నామని వివరించారు.

24 గంటలూ పశువైద్య సేవలు

పశు సంవర్ధశాఖ అధికారి డాక్టర్ దివాకర్

గుడివాడ : గుడివాడ ప్రభుత్వ వెటర్నరీ హాస్పటల్లో 24 గంటలు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని కృష్ణాజిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి ఎంఎస్సీఎ దివాకర్ అన్నారు. శుక్రవారం పశుసంవర్ధక వైద్యశాలలో రాత్రివేళలో వైద్య సేవలు అందుబాటులో ఉండటం లేదని సామాజికవేత్త జనసేన నాయకుడు ఆర్.కె చేసిన విజ్ఞప్తి మేరకు డాక్టర్ దివాకర్ స్పందించారు. పశు సంవర్ధక శాఖ వైద్యశాలలో పర్యటించి విలేకర్లతో మాట్లాడారు. 24 గంటలు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాడి రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం అనేక నూతన విధానాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. గాయపడిన పశువుల వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించేలా పశుసంవర్ధక శాఖ పనిచేస్తుందన్నారు. గుడివాడలో కూడా అదే విధంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. పశువుల పెంపకం దారులు తమ పశువులను రాత్రి వేళల్లో రోడ్లపై వదలొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ చిన్న సమస్య తలెత్తిన ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

'మెల్లో' ఉత్పత్తులు ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సౌందర్య సంరక్షణ ఉత్పత్తుల్లో మెల్లో హెర్బల్స్ నూతన ఉత్పత్తులను ఆవిష్కరించినట్లు సంస్థ వ్యవస్థాపకురాలు వైశాలి శారద ఒక ప్రకటనలో తెలిపారు. హెర్బల్ ఉత్పత్తులను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ప్రతి ఒక్కరికీ అందిండచంలో మెల్లో సంస్థ కృషి చ ఏస్తుందన్నారు. మెల్లోఅగ్రభాగాన నిలిచిన లిప్ ట్రీట్‌మెంట్ బాదం నూనె, టంకనామల్, జసదా భస్మం వంటి ఆయుర్వేద పదార్థాలతో తయారుచేసినట్లు తెలిపారు.వాతావరణం ఎలా ఉన్నా అన్ని కాలాలలో పెదవులు పగిలినా, పొడిబారినా వాటిని నయం చేసి ఎక్కువ సేపు మెరిసే విధంగా ఆకర్షణీయంగా ఉంచుతుందన్నారు. అంతేకాకుండా పెదవులు మృదువుగా ఉండే విధంగా కూడా చేస్తుందన్నారు. అన్ని సౌందర్య సాదన షోరూమ్‌లలోనూ లభ్యమవుతుందని తెలిపారు. ఆయుర్వేద స్పాలు, ఇతర మాల్స్‌లో కూడా లభ్యమవుతుందన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాలకు
ధూప,దీప, నైవేద్యం పథకం వర్తింపు

ప్రజాశక్తి-భవానీపురం: రాష్ట్రంలోని ఆదరణలేని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ధూపదీప నైవేద్యం పథకం వర్తింపు చేయాలని చేసిన అభ్యర్థన మేరకు శుక్రవారం ఎండోమెంట్ రాష్ట్ర కమిషనర్ యస్. సత్యనారాయణ జీ.ఓ. నెంబర్ 665 అమలు చేయటం అభినందనీయమని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎండోమెంట్ కమిషనర్ యస్.సత్యనారాయణ నుండి ఆర్డర్ కాపీని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు కొట్టు సత్యనారాయణ, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎండోమెంట్ కమిషనర్ యస్.సత్యనారాయణలకు ధన్యవాదాలు తెలిపారు.

'డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ' పేరుతో మోసం

ప్రజాశక్తి-వన్‌టౌన్: పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఇప్పిస్తానని, అందులో పార్టనర్‌గా చేస్తానని నమ్మించి ఓ వ్యక్తి రూ.60 లక్షల వరకూ మోసగించాడని వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కె.ఎల్.రావు నగర్‌లో ఉంటున్న ఎలకల కనక సింహాచలం ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తుంటాడు. దూరపు బంధువైన జగుపిల్ల రాంగోపాల్ కొత్తపేట రావిచెట్టు సెంటర్ దగ్గరలోని నేతాజీ బొమ్మ ఎదురుగా ఎస్ఎస్ఎస్ కమ్యూనిషన్ అనే సెల్‌పోన్స్ షాప్‌ను నాలుగు సంవత్సరాలుగా నడుపుతున్నాడు. విఎస్‌టి ఇండస్ట్రీస్ అనే పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సంస్థలో ఏఎస్ఎం (అసిస్టెంట్ సేల్స్ మేనేజర్)గా పనిచేస్తున్నట్లు సింహాచలంకు రాంగోపాల్ చెప్పాడు. వ్యాపారం చేస్తే లాభాలు వస్తాయని, డిస్ట్రిబ్యూషన్ పాయింట్ తీసుకుంటే అందులో పార్టనర్‌గా చేస్తానని, త్రిబుల్ ఎస్ కమ్యూనికేషన్స్ షాప్ వెనుక రూమ్‌లో పొగాకు ఉత్పత్తులతో ఉన్న తన ఆఫీస్ ఉందని చూపించాడు. దీనిని నమ్మిన సింహాచలం 2020 నుండి ఆన్‌లైన్, చేతి ద్వారా పలు దఫాలుగా మొత్తం కలిపి సుమారు రూ. 60 లక్షలు ఇచ్చాడు. ఆరు నెలల క్రితం వన్‌టౌన్ ఏరియాలో సుభాశ్రీ జనరల్ స్టోర్స్‌ని ఓపెన్ చేశానని, కలిసి వ్యాపారం చేద్దామని రాంగోపాల్ నమ్మిస్తూ వచ్చాడు. అయితే ఏప్రిల్‌లో సుభశ్రీ జనరల్ స్టోర్ నష్టాలు వచ్చాయని రాంగోపాల్ మూసేశాడు. అయితే కొరగంజి మహేశ్వరరావు, వసంతరావు, రాంపిల్ల వెంకటేష్, పిల్ల పవన్ కళ్యాణ్, పిల్ల వెంకట సూర్య భవానీ వద్ద నుండి కూడా రాంగోపాల్ డబ్బులు తీసుకునాడని తెలుసుకున్న సింహాచలం తన డబ్బులు ఇవ్వాలని పది రోజులుగా ఫోన్ చేసినా రాంగోపాల్ పోన్ స్విచ్ ఆప్ అని రావటంతో మోసపోయామని గ్రహించిన సింహాచలం కొత్తపేట పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

మొదటిపేజీ తరువాయి

సంక్షేమ పథకాలకు జగన్ ఫొటో తగదు

నడుస్తోందన్నారు. పిల్లలకు సంబంధించిన 16, రైతులకు సంబంధించిన 16, కేంద్రం ద్వారా 60 పథకాల వరకు రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పథకాలన్నీ పక్కదోవ పట్టిస్తోందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు రాజబాబు అధ్యక్షత వహించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, మట్ల కబర్తి, సుధాకర్‌యాదవ్, వెంకటకృష్ణ, భోగాది రమాదేవి, బుచ్చిరాజు, తుంగల మురళీకృష్ణ, తుంగల వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడిలో ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు





ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై ధర్మపథంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కళా ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులో గల వేదికపై తెలంగాణా హైదరాబాద్‌కు చెందిన ఆశ్రిత ప్రసన్న వీరభొట్ల నృత్య కళాకారుల నేతృత్వంలో కళా ప్రదర్శనలు జరిగాయి. గణపతి ప్రార్థన, బ్రహ్మాంజలీ, అంబాష్టకం, మహేశ్వరి మహాకాళి, జతిస్వరం, తిల్లాన, లలిత హారతి వంటి భక్తి గీతాలకు కీర్తన దామరాజు, ప్రవర కొడుకుల, మోక్ష నూకల, అండలూరి సమన్వి, సూరసాని సాన్వి రెడ్డి, ఈసనాగరి నిధి, వీరభొట్ల ఆశ్రిత ప్రసన్న కళాబృందం భక్తిగీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురు భక్తులను అలరించాయి.

దుర్గమ్మకు పలు భక్త బృంద సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాడ సారె సమర్పించటానికి తరలివచ్చారు. మచిలీపట్నం నుండి శ్రీ భ్రమరాంభిక సేవా సంఘ సభ్యులు, ఉండవల్లి సెంటర్ నుండి లలితా భక్త మండలి, కొత్తపేట నుండి పి.ఆనంద్ బందం, వివిధ ప్రాంతాలకు చెందిన బందాల వారు కలిపి మొత్తం 500 మంది పైగా అమ్మవారికి సారె సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి దంపతులు శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు దర్శించుకున్నారు. ఆలయ ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

మాతా, శిశు మరణాల నియంత్రణకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్సిటీ

జిల్లాలో మాతా శిశు మరణాలు సంభవించకుండా, కనీస స్థాయికి తగ్గించి, దశల వారీగా మాతా శిశు మరణాలను పూర్తి స్థాయిలో నిరోధించేలా చూడాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖాధికారుల పై ఉందని జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ విడిది కార్యాలయ వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో వివిధ కారణాలతో సంభవించిన మాతా శిశు మరణాలపై కలెక్టర్ డిల్లీరావు, సబ్ కమిటీలోని సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్త, మరణాలు సంభవించిన ప్రైవేటు ఆసుపత్రి వైద్యులతో నమోదైన కేసుల వివరాలు, మరణాలకు గల కారణాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు మరణాల్లో వైద్యుల నిర్లక్ష్యం లేనప్పటికీ, ఇటువంటివి సంభవించకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. సకాలంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఎప్పటికప్పుడు గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలను నిర్వహించి రక్త హీనతను నివారించి హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచాలన్నారు. మరణాల నివారణకు వైద్యులు అంకిత భావంతో పనిచేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. వైద్యుల నిర్లక్ష్యం వలనే మరణాలు సంభవిస్తున్నాయనే భావన ప్రజల్లో కలగరాదన్నారు. వైద్య ఆరోగ్య రంగానికి కోట్లాది రూపాయల నిధులను ఖర్చుచేస్తూ, వైద్య ఆరోగ్య రంగంలో డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది నూరు శాతం నియామకాలు చేసినప్పటికి మాతా, శిశు మరణాలు సంభవించడం బాధాకరమని, ఇకపై ఇటువంటివి పునరావతం కారాదని, పునరావృతం అయితే సంబంధిత పిహెచ్‌సి వైద్యుల నిర్లక్ష్యంగా భావించవలసి ఉంటుందని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. సమావేశంలో మే నెలలో జరిగిన మూడు మాతృ మరణాలను, 36 శిశు మరణాలను, సంభవించిన కారణాలను సబ్‌కమిటీతో చర్చించారు. మాతృ మరణం సంభవించిన పూసల అనురాధ భర్త శంకర్‌ను వివరాలు అడిగి తెలుసుకుని ముగ్గురు పిల్లలను వసతి గృహ పాఠశాలలో చేర్పించి ఆశ్రయం కల్పించాలని కలెక్టర్ డిల్లీరావు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ, సమగ్ర శిక్ష అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యం. సుహాసిని, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి. ఉమాదేవి, డిప్యూటి డియం అండ్ హెచ్‌వో డా. వై నళినిదేవి, డా. పద్మవతి, డిపిహెచ్ఎన్‌వో కె.ఎల్ లిడియా, గైనికాలజిస్ట్ డా. హిమబిందు, పిడియాట్రిక్స్ డా. ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల వద్దకే 'జగనన్న సురక్ష' : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతీ ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని ఆయన కార్యాలయం నుండి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించి అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, ప్లానింగ్‌బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణువర్ధన్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి, విశ్వబ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ టి. శ్రీకాంత్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ శివరామకృష్ణ, ఇండస్ట్రీల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి శివశక్తి పుణ్యశ్రీ, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, బట్రాజ్ కార్పొరేషన్ చైర్మన్ కూరపాటి గీతాంజలిదేవి, సివిల్ సప్లయి స్టేట్ బోర్డు డైరెక్టర్ టి. చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి కె.అనురాధ హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ శనివారం నుండి ప్రారంభమయ్యే కార్యక్రమంలో జిల్లాలోని 16 మండలాలు 4 మున్సిపాలిటీలు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధితో పాటు మొత్తం 605 సచివాలయాల నందు 10,256 మంది వాలంటీర్లు వారికి కేటాయించిన ప్రతీ ఇంటికి వెళ్లి వాలంటీర్ యాప్ నందు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అవగాహన మరియు సంక్షేమ ఫలాలు వారికి అందుతున్న తీరు గురించి నిర్దేశించిన ప్రశ్నావళిని పూరించాలన్నారు. జూలై ఒకటి నుండి ప్రారంభమయ్యే కార్యక్రమంలో ప్రతీ మండల మున్సిపల్ పరిధిలో తహాశీల్దార్ ఆధ్వర్యంలో ఒక టీమ్, యంపిడివో మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో మరోక టీమ్ రోజు రెండు సచివాలయాలు సందర్శించి వాలంటీర్ యాప్‌లో ప్రజలు అడిగిన సేవలను పరిశీలించి అర్హులైన వారికి ధృవపత్రాలు, ఇతర సేవలు అందజేయాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-భవానీపురం: రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని మహిళ మృతిచెందిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బొడ్డు రాయి సెంటర్, గొల్లపూడిలో గోసే వంశీ యశ్వంత్ నివాసం వుంటూ, గొల్లపూడి సచివాలయం-1 నందు వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 22వ తేదీ రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో వంశీ యశ్వంత్ ఇబ్రహీంపట్నం నుండి ఇంటికి వస్తుండంగా గొల్లపూడి పైపుల కంపెనీ వద్దకు వచ్చేసరికి జనాలు గుమ్ము కూడి ఉన్నారు. దీంతో వెళ్లి చూసేసరికి సుమారు 55 సంవత్సరాల వయసు కల్గిన మహిళ రోడ్ మీద రక్తపు గాయలతో పడి ఉంది. గ్రీన్ కలర్ చీర, ఫైలైట్ పసుపు డైజైన్ కలిగి ఉంది. ఆమె పద్మావతి కళ్యాణ మండపం వైపు రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు నుండి ఇబ్రహీంపట్నం వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఆమెను ఢీకొని వెళ్ళిపోయింది. దీంతో ఆమె తలకు దెబ్బలు బాగా తగిలి చనిపోయింది. ఆమె గురించి చుట్టుప్రక్కల విచారించినా ఆమె వివరాలు తెలియకపోవటంతో వంశీ యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదుపై భవానీపురం పోలీసులు శుక్రవారం కేసు నమోదుచేశారు. గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మార్చురీలో భద్రపరిచారు. ఆమె గురించి తెలిసినవారు భవానీపురం పోలీసులను సంప్రదించాలని సిఐ సలాం తెలిపారు.

306 మంది డిఎస్‌సి అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు : డిఇఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

డిఎస్‌సి-2008, డిఎస్‌సి 1998లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా మినిమం టైం స్కేల్‌లో కాంట్రాక్టు పద్ధతి లో నియామకం పొందిన అభ్యర్థులకు మెరిట్ ఆధారంగా 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పునర్నియామకానికి శు



ఉత్తర్వులను అందజేస్తున్న డిఇఒ తాహెరాసుల్తానా

క్రవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించి డిఇఒ తాహెరా సుల్తానా నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మంచి క్రమశిక్షణతో విద్యాబోధన చేయటం ద్వారా విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేయాలని సూచించారు. డిఎస్‌సి 2008లో 115 మంది, డిఎస్‌సి 1998లో 192 మంది అభ్యర్థులగాను 191 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏడి అజీజ్, సూపరింటెండెంట్లు పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

నేడు దేవాలయ భూములకు కౌలు వేలం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన 10.70 ఎకరాలు, ఆంజనేయ స్వామి దేవస్థానానికి చెందిన 5.57 ఎకరాలకు కౌలు వేలం పాట శనివారం నిర్వహిస్తున్నట్లు ఇఒ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గల రైతులు వేలంపాటలో పాల్గొని కౌలుకు పాడుకోవాలని కోరారు. షరతుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు.

మలేరియాపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-ఉయ్యూరు

దోమల వల్ల మలేరియా, ఫైలేరియాతో పాటు ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయని ప రిసరాల పరిశుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దోమలు పెరగకుండా, వ్యాధుల బారిన పడకుండా జీవించొచ్చునని జిల్లా మలేరియా అధికారి బి.రామారావు అన్నారు. మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం చినఓగిరాల, గండి గుంట గ్రామాల్లో పర్యటించి అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దోమలే సమాజానికి ప్రధాన శత్రువులని దోమల ఉత్పత్తి పెరగకు ండా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వకుండా చూడాలన్నారు. ఇళ్లలోని కూలర్లలో నీటిని ప్రతివారం పూర్తిగా తొలగించి శుభ్రపరచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, దోమతెరలు ఉపయోగించి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చినఓగిరాల పీహెచ్సీ వైద్య అధికారి వి.రాకేశ్ సూచించారు. సబ్ యూనిట్ అధికారి సర్వారాయుడు, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతానికి కృషిచేయాలి

పెడన : జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెడన మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ మొహమ్మద్ ఖాజా పేర్కొన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో 1,2 సచివాలయాల్లోని వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులకు జగనన్న సురక్షపై ఎంఎల్ఒ గూడవల్లి రాజశేఖర్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి మహీంద్రా, టిపిఓ ఏసుబాబు, వైసిపి కౌన్సిల్ పక్ష నాయకులు బళ్ళ గంగయ్య, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతీన్ ఖాన్, కౌన్సిలర్లు బల్ల పద్మ, రాహేతున్నిసా, 3,5,6 వార్డుల సచివాలయ కన్వీనర్లు కారుపర్తి రాము, ఎండి నూరుద్దీన్, కోదూరి శీను, సచివాలయాల అడ్మిన్లు బాలకష్ణ, దేవిక తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** పట్టణ స్థానిక పెద్దరికపాడులోని 25వ వార్డు సచివాలయంలో జగనన్న సురక్షపై ఏర్పాటుచేసిన సమావేశంలో వైసీపీ పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పిసి) మాట్లాడారు.

మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

బందరు ప్రభుత్వాసుపత్రి ఎదుట బంధువుల ధర్నా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక సర్వజన ప్రభుత్వాసుపత్రి శు క్రవారం ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ప్రమాదంలో మృతి చెందిన కుంపటి జాయ్ సన్ని మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం గురువారం రాత్రి పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుడిపై కేసు నమోదులో పోలీసులు తాత్సారం చేస్తున్నారంటూ ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బసవ అధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద



కొవ్వొత్తులతో నిరసన తెలియజేస్తున్న కుటుంబ సభ్యులు

ఆందోళనకు దిగారు. మృతుని కుటుంబానికి ఎలాంటి నష్టం పరిహారం చెల్లించకుండా, అన్యాయం చేసే దిశగా పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారంటూ బంధువులు, గ్రామస్తులు, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు ఆసుపత్రి గేటు వద్ద ధర్నా నిర్వహించారు. మరో పక్క కుంపటి జాయ్ సన్నీ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ లంకపల్లి గ్రామం మహిళలు నిరసన తెలుపుతూ జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మృతుని కుటుంబానికి నష్టపరిహారం, వాహన ఇన్సూరెన్స్, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో కుంపటి జాయ్ సన్నీ మృతి

చల్లపల్లి-మచిలీపట్నం జాతీయ రహదారిలో జీలగలగండి కాలనీ శివారులో గురువారం రాత్రి ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘంటసాల మండలం లంకపల్లికి చెందిన కుంపటి జాయ్ సన్నీ (26), అతని మిత్రుడు సంతోష్ తో కలిసి మచిలీపట్నం నుంచి లంకపల్లికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఎండకుదురు పంచాయతీ పరిధిలోని జీలగలగండి కాలనీ శివారులో వీరి ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో జాయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ సంతోషును 108లో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం విధితమే. కాగా శుక్రవారం పొద్దుపోయే వరకు ఆసుపత్రి వద్ద మృతుని కుటుంబసభ్యులు ఆందోళన కొనసాగించారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఎంఎస్‌పి నాయకులు స్పష్టం చేశారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటిన తెలుగు తేజం

పెడన : ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన జేఈఈ అడ్వాన్స్ లో పరీక్షల్లో జాతీయ స్థాయిలో పెడనకు చెందిన సమ్మెట అవినాష్ సాయి 17వ స్థానాన్ని సంపాదించారు. పెడన మండలం బల్లిపర్రు గ్రామానికి చెందిన సమ్మెట ఫణి శేఖర్ కుమారుడు సమ్మెట అవినాష్ సాయి. ప్రాథమిక విద్య నుండి ఉత్తమ విద్యార్థిగా రాణిస్తూ జాతీయస్థాయిలో 17వ ర్యాంకును పొందాడు. అవినాష్ తండ్రి ఓ సామాన్య రైతు.ఓ కుగ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి జాతీయస్థాయిలో ర్యాంకు సాధించిన అవినాష్ కి పలువురు అభినందనలు తెలిపారు. సమ్మెట అవినాష్ సాయి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పెడన జనసేన నియోజకవర్గం నాయకులు ఎస్ వి బాబు ఆకాంక్షించారు.

వరినారుమళ్ల తయారీలో రైతాంగం

ప్రజాశక్తి-పెదపారుపూడి

గత మూడురోజులుగా అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనుల్లో రైతాంగం నిమగ్నమైంది. తొలకరికి ముందే వేసవి దుక్కులు దున్ని పంట పొలాలను సిద్ధం చేసుకున్నారు. తొలకరి పలకరింపుతో రైతులు వడివడిగా ఖరీఫ్ పనుల వైపు అడుగులు



వేస్తున్నారు. రుతుపవనాల ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఓ మోస్తరు వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు నారుమడులు సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే వ్యవసాయశాఖ ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు సమాయత్తమైంది. దుక్కుల సమయంలో గత పంట అవశేషాలైన మోడు, వ్యర్థాలను తొలగించి భూమి సారాన్ని పెంపొందించే పచ్చిరొట్ట విత్తనాలను చల్లుకున్నారు. బోర్లు సదుపాయం ఉన్న రైతులు ఇప్పటికే దుక్కి పూర్తి చేసి నారుమడి సిద్ధం చేసి ఆ ప్రాంతానికి అనువైన విత్తన రకాలను ఎంపిక చేసుకుని నారుమడుల్లో చల్లారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా 25 మండలాల పరిధిలో సాధారణ సాగు విస్తీర్ణం1,82,861 హెక్టార్లు. గతేడాది 1,79,118 హెక్టార్లలో సాగు జరిగింది. ఈ ఏడాది 17,9140 లక్షల హెక్టార్లలో జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల పంటలు సాగు జరుగుతుందని వ్యవసాయ శాఖ ఇప్పటికే అంచనాకు వచ్చింది. బోర్లు సదు పాయం ఉన్న పొలాలతో పాటుగా మిగిలిన రైతులు కూడా సాగు పనుల్లో నిమగ్నమయ్యేందుకు ప్రభుత్వం ఈ ఏడాది కూడా ముందుగానే కాలువలకు సాగునీటిని విడుదల చేసింది. ప్రధాన కాలువల ద్వారా శివారు భూములకు సాగునీరు చేరుతోంది. దీంతో ఆయా ప్రాంతాల రైతులు కూడా ఖరీఫ్ పనుల్లో నిమగ్నమవుతున్నారు. పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు, పామర్రు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, గుడివాడ, గుడ్లవల్లేరు, మొవ్వ తదితర మండలాల్లో ఇప్పటికే వరినారుమళ్లు పోశారు. మరికొన్ని రోజుల్లో ఏపుగా పెరిగే అవకాశం ఉంది. ఉధృతంగా వర్షాలు కురిస్తే జులై మొదటి లేదా రెండో వారం నుంచి వరినాట్లు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. పైన పేర్కొన్న మండలాల పరిధిలో బోర్లు ఉన్న చోట్ల ఇప్పటికే వరినార్లు ఇదివరకే పోశారు.

వైవీబీకి టిడిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-ఉయ్యూరు

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్‌ను పలువురు టిడిపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో రమేష్ హాస్పిటల్లో చికిత్స పొంది ఉయ్యూరులోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేంద్రప్రసాద్‌ను విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని,



రాజేంద్రప్రసాద్‌ను పరామర్శిస్తున్న కేశినేని, బూరగడ్డ తదితరులు

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకుడు ఎంకే బేగ్, శివరామ్ కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ వీరునిగా పేరొందిన రాజేంద్రప్రసాద్ త్వరగా కోలుకుని ప్రజల కోసం మరిన్ని ఉ ద్యమాలు చేయాలని ఆకాంక్షించారు. 47 సంవత్సరాలుగా ఎన్నో ప్రజా ఉద్యమాలు, 25 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధిగా నిస్వార్థ సేవ చేసిన రాజేంద్రప్రసాద్ త్వరగా కోలుకో వాలని వేదవ్యాస్, రామకృష్ణ అన్నారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బీసీ సాధికారక కన్వీనర్ జంపాన వీరశ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, నగర పంచాయతీ కౌన్సిలర్ పలియాల శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకుడు కోడె హరీశ్, పరిమి భాస్కర్ తదితరులు రాజేంద్రప్రసాద్‌ను కలసిన వారిలో ఉన్నారు.

పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ తొలి మెట్టు

తోట్లవల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు తొలి మెట్టు లాంటివని తోట్లవల్లూరు జెడ్పీటీసీ సభ్యులు జొన్నల రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేవరపల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ పి.కే. డి.వి.లక్ష్మీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఐదేళ్ల ప్రాయం వరకు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలను తీర్చిదిద్దారన్నారు. ఇప్పుడు ప్రాథమిక పాఠశాలలో చేర్పించే సమయం ఆసన్నమైందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మంచి పౌష్టికాహారం అందుతోందన్నారు. సిఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన బాలామృతం పిల్లలకు బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఐదేళ్లు నిండిన పిల్లలకు సర్టిఫికెట్లను అందజేశారు. సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ భీమవరపు శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి బి. సుభాష్ కుమార్, అంగన్వాడి టీచర్లు ఎన్. అనురాధ,టి.లక్ష్మీ తిరుపతమ్మ, చాగంటిపాడు అంగన్వాడి టీచర్లు ఎన్.సుగుణ కుమారి, ఎన్. అనిత, కే.జ్యోతిలక్ష్మి, సిహెచ్. మీనాక్షి,ఎం.నాగలక్ష్మి పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యులు రామ్మోహనరెడ్డి

కెబిఎన్ విద్యార్థినికి ఎక్స్‌లెన్స్ అవార్డు



ప్రజాశక్తి-వన్‌టౌన్: కాకరపర్తి భావనారాయణ కళాశాల విద్యార్థిని ఎ.జ్యోతిమల్లిక ఏపీ ఉన్నత విద్యామండలి ప్రకటించిన ఎక్స్‌లెన్స్ అవార్డును గెలుచుకొని లక్ష రూపాయాల నగదు బహుమతిని కైవసం చేసుకుందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు తెలిపారు. కమ్యూనిటీ సర్వీస్ విభాగంలో మొదటి బహుమతిని అందుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతిని తమ విద్యార్థి అందుకున్నదని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జ్యోతిమల్లికను కళాశాల మాతసంస్థ ఎస్‌కేపీవీవీ హిందూహైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు చిట్టూరి ఆనందసుధాకర్, కోశాధికారి గోళ్ల బాబావిజయకుమార్, కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 120 సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూ హైస్కూల్స్ కమిటీ, 57 సంవత్సరాల కేబీఎన్ కళాశాల ప్రస్థానంలో లక్షలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి అన్నం రామకష్ణారావు, పొట్టిశ్రీరాములు కళాశాల కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు ఎస్.మణికంఠ, అధ్యాపకులు డాక్టర్ జి.కృష్ణవేణి, జి.లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు సరికాదు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, ట్రూఅప్ చార్జీలు ఉపసంహరించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ సెంటర్లో శుక్రవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి నేడు ప్రజలపై అధిక భారాలు మోపారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, మూలి సాంబశివరావు పాల్గొన్నారు.

గ్రోవెరో టెక్నాలజీస్ ప్రారంభం

విజయవాడ: సుస్థిర వ్యవసాయ పద్ధతులు, ఆహార భద్రతకు బలమైన నిబద్ధతతో గ్రోవెరో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కొత్త వ్యవసాయ సాంకేతిక సంస్థను విజయవాడ నోవాటెల్ హోటల్‌లో శుక్రవారం ప్రారంభించారు. విజయవాడలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండర్, డైరెక్టర్ పిజె శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రోవెరో టెక్కాలజీస్ రైతులు పంటలను పండించే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చడం, ఉత్పాదకతను పెంచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రోవెరో టెక్నాలజీస్ వ్యవసాయం, అనలిటిక్స్, టెక్నాలజీలో నిపుణుల బృందంతో వినూత్న పరిష్కారాల ద్వారా రైతులను బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుందని తెలిపారు. సిఈఒ వేముల సురేష్ మాట్లాడుతూ గ్రోవెరో టెక్నాలజీస్ దాని వినూత్న పరిష్కారాలతో రియల్ టైమ్ డేటా, అంతర్దృష్టులతో రైతులను శక్తివంతం చేయడానికి రూపొందించబడిందని చెప్పారు.. తద్వారా వారు అధిక దిగుబడిని సాధించడానికి, ఖర్చులను తగ్గించడానికి దోహదపడుతుందన్నారు. నేషనల్ సేల్స్ హెడ్ పి.భాస్కర్ మాట్లాడుతూ గ్రోవెరో వద్ద తాము సాంకేతికత, వ్యయ పోటీతత్వం మరియు కస్టమర్ సేవల యొక్క ప్రధాన విలువలతో కంపెనీని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బిజినెస్ హెడ్ వైయన్వి ఉమాకుమార్ మాట్లాడుతూ గ్రోవెరోకు పంట వైవిధ్యీకరణ వ్యూహం మరియు విత్తనానికి హార్వెస్ట్ సొల్యూషన్స్ ఉన్నాయన్నారు.



ఉన్నత విద్యలో ప్రపంచ స్థాయి సంస్కరణలు


ప్రసంగిస్తున్న రామమోహనరావు

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగంలో ప్రపంచస్థాయిలో ప్రమాణాలను పెంపొందించేందుకు అనేక సంస్కరణలకు ఉన్నత విద్యామండలి శ్రీకారం చుట్టిందని ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులు, కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే. రామమోహనరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు, సింగిల్ మేజర్ సబ్జెక్ట్ తదితర అంశాలపై అవగాహనా సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన ఆచార్య కే రామమోహనరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా చోటు చేసుకున్న విప్లవాత్మకమైన సాంకేతిక ప్రగతి అన్ని రంగాలను ప్రభావితం చేస్తుందన్నారు. అందులో భాగంగా ఉద్యోగావకాశాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు.

ఉత్పాధక, సేవా తదితర రంగాలపై మరింత ప్రభావాన్ని చూపుతుందన్నారు. ప్రపంచంలోని అభివద్ధి చెందిన దేశాల విద్యావిధానంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు కొనసాగుతున్నాయన్నారు. అలాగే రానున్న ఐదేళ్ల కాలంలో ప్రపంచంలోని మానవ వనరుల్లో భారతదేశం నుంచి 20 శాతం భాగస్వామ్యం ఉండనుందన్నారు. ఈ నేపథ్యంలో దేశంలో నూతన విద్యావిధానానికి 2020లో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలో డిగ్రీ కోర్సులో మూడు సబ్జెక్ట్‌లపై తప్పనిసరిగా పట్టు సాధిస్తేనే మార్కులు ఉండేవన్నారు. ప్రపంచంలో చాలా దేశాల్లో ఇంటర్ తరువాత నాలుగు సంవత్సరాల డిగ్రీ ఉంటుందని, అది చేస్తే ఏ రంగంలోనైనా మరింత ఉన్నత స్థాయి విద్యాభ్యాసం చేయవచ్చని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య రామమోహనరావు

25న ఉషారామాలో హై అల్టిట్యూడ్ బెలూన్ శాట్ ప్రయోగం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: అంతరిక్ష పరిశోధన, సంబంధిత శాస్త్ర రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్వీ ప్రసాద్ అన్నారు. నగరంలోని మేనర్ ఫుడ్ ప్లాజాలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన రంగాల్లో మంచి భవిష్యత్తు ఉన్నందున, విద్యార్థులు రాణించేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యతలతో వారిని సన్నద్ధం చేయడం తమ బాధ్యతని వెల్లడించారు. స్పేస్ కిడ్జ్ ఇండియా సహకారంతో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 25వ తేదీ ఆదివారం అంతరిక్ష అన్వేషణపై అవగాహన కల్పించేందుకు అధిక ఎత్తులో ఉండే బెలూన్‌ను సిద్ధం చేశామని తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, స్పేస్ క్రాఫ్ట్‌లు, గ్రౌండ్ సిస్టమ్ రూపకల్పనలో స్పేస్ కిడ్జ్ భారతదేశంలోనే అగ్రగామిగా ఉందని చెప్పారు. విద్య పరిశోధన, పరిశ్రమల అవసరాలను తీర్చడానికి అంతరిక్షంలో ఆర్థిక, స్థిరమైన లక్ష్యాలను సాధించడం వారి లక్ష్యమని అన్నారు. అంతరిక్షాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి, పొదుపు చేయడంలో భాగంగా హై అల్టిట్యూడ్ బెలూన్‌ను, నానో ఉండే ఉపగ్రహాల ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవాన్ని అందిస్తూ, అంతరిక్ష విద్యను ప్రోత్సహించడానికి ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉషారామ బందాన్ని కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం అభినందించారు. ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. రాజశేఖర్‌రావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.యజ్ఞసాయి, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ రిఫత్ షారూక్, ఉషారామ బెలూన్ శాట్ మిషన్ డైరెక్టర్ అక్షయ్, స్పేస్ కిడ్జ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం

భవానీపురం పరిధిలోని 33/11 కె.వి. భవానీపురం సబ్ స్టేషను మరమత్తులలో భాగంగా ఈ నెల 24వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రాంబ్వే రోడ్, సభాపతి రోడ్, అరుణకుమారి వీధి, బాజీ బాబా మందిరం వీధి, ఆశ్రమంవీధి, ఔట్ ఏజెన్సీ, దర్గా ఏరియా, వెంకటేశ్వర ఫౌండరీ రోడ్, ఓల్డ్ ఎం.ఐ.జి, వెల్లంపల్లి కాలనీ, టీచర్స్ కాలనీ, ఇందిర ప్రియదర్శిని కాలనీ, హెచ్ఐజి, ఎంఐజి 1, 2, ఐరన్ యార్డ్, హెచ్.బి.కాలనీ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పది విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: వన్‌టౌన్ కొత్తపేటలో గల ఎస్.కె.పి.వి.వి హిందూ హైస్కూల్లో 2022- 23 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులను ఇటీవల జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు సత్కరించారు.



ఈ నేపధ్యంలో శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్కూలు కమిటీ కార్యదర్శి కె.ఎల్.వి మోహనరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు ఆయా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఎస్ అశోక్ కుమార్ (572), డి ఆదిత్య దుర్గాప్రసాద్ (570), ఎం వై వి మార్కండేయ మణికంఠ (562), కే యశ్వంత్ (557) లకు మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేయడంతో పాటు ప్రోత్సాహక నగదు బహుమతిని కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు పేరుతో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించటం శుభపరిణామం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా విద్యార్థుల్లో విద్య పట్ల మరింత అంకిత భావంతో కూడిన పట్టుదల, కసి పెంపొందుతాయని తెలియజేశారు.

దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు

శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం కమిటీ హెచ్చరిక

ప్రజాశక్తి-వన్‌టౌన్

స్థానిక కొత్తపేట శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం కమిటీపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధ్యక్షులు వంజరపు సూర్యారావు హెచ్చరించారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివద్ధి పనులను ఓర్చుకోలేని కొందరు వ్యక్తులు తమపై రకరకాలుగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ దేవాలయాన్ని అభివద్ధి నిమిత్తం 6 నవంబర్ 2021న మాజీ దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తమ కమిటీకి అప్పచెప్పారని తెలిపారు. ఇంద్రకీలాద్రి దేవస్థానం దత్తత దేవాలయంగా స్వీకరించి, వారి ద్వారా ధూపదీప కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. గుడి అభివృద్ధికి కొందరు అడ్డుపడడం సమంజసం కాదన్నారు. సోషల్ మీడియాలోనూ దూషిస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేపు ఒలింపిక్ రన్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విజయవాడలో ఒలింపిక్ రన్ నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశామని ఉమ్మడి కష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.బ్రహ్మాజీ, పి.పద్మజబాల తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని వాలీబాల్ హాల్‌లో ఉమ్మడి కష్ణా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 25వ తేదీ ఆదివారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ఉదయం ఆరు గంటలకు రన్ ప్రారంభమవుతుందన్నారు. నాలుగు కిలోమీటర్లు కొనసాగే ఈ రన్‌లో అన్ని వయసుల వారు పాల్గొనవచ్చన్నారు. అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, అర్జున, ద్రోణచార్య అవార్డుల గ్రహీత ఎ.రమణరావు, అంతర్జాతీయ ఆర్చర్, అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతి సురేఖ జెండా ఊపి రన్‌ను ప్రారంభిస్తారన్నారు. ఇప్పటికే ఈ రన్‌లో పాల్గొనేందుకు 400 మంది పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ రన్‌కు ప్రాతినిధ్యం వహించే ప్రతిఒక్కరికి జెర్సీలు, సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అసోసియేట్ జాయింట్ సెక్రెటరీ సులోచన కార్యవర్గ సభ్యులు జి.రవిశంకర్, ఎండి ఖాజాకరీం పాల్గొన్నారు.

